LVPEI
So that all may see
L V Prasad Eye Institute

# అనుభవం...

జులై 2018

## నా స్టెమ్‌సెల్ చికిత్సలో నేను నా డాక్టరును పూర్తిగా విశ్వసించాను



తీవ్రమైన మరియు క్లిష్టమైన కంటిసమస్యల చికిత్సకై ఎల్విపిఇఐలో ఇవ్వబడుతున్న అత్యాధునిక స్టెమ్‌సెల్ చికిత్సగురించి లాస్ ఏంజిలస్, కాలిఫోర్నియాకు చెందిన కిస్టోస్ స్ట్రాపోలోస్ విన్నారు. ఒక కంటి ఇన్ఫెక్షన్‌వలన ఆయనకు కంటిలో పెరిగిన కార్నియా మచ్చ ఆయన చూపును ప్రభావితం చేసింది. ఆయన ఉంటున్న నగరంలో సముచితమైన చికిత్స లేకపోవడంవలన డా సయన్ బాసును సంప్రదించడానికి ఆయన అంతదూరంనుంచి హైదరాబాద్‌కు వచ్చారు. తనకు ఇచ్చిన స్టెమ్‌సెల్ మార్పిడివలన వచ్చిన దృష్టి ఫలితంపట్ల అమిత ఆనందపడుతూ ఆయన ఇలా అన్నారు: "ఎల్విపిఇఐలో నా అనుభవం అసాధారణమైనది. శస్త్రచికిత్స, అందులో ముఖ్యంగా కళ్ళకి అనగానే చాలా భయమనిపిస్తుంది. కానీ, డాక్టర్లు మరియు వారి బృందానికి ఉన్న అనుకూల దృక్పథం మరియు నైపుణ్యం ఈ సంస్థలోని గొప్పదనం. ముఖ్యంగా నేను డా సయన్ బాసును విశ్వసించాను. నాకు ఇస్తున్న చికిత్స విజయాన్ని గురించి హామీ ఇవ్వబడింది." ఇప్పటివరకూ ఎల్విపిఇఐలో 1600కు పైగా వినూత్న స్టెమ్‌సెల్ ఆధారిత శస్త్రచికిత్సలు చేసారు. దేశ విదేశాలనుంచి వచ్చిన రోగులు జీవితాన్నే మార్చగల ఈ వినూత్న శస్త్రచికిత్సల ప్రభావంతో ప్రయోజనం పొందారు.

## బిడ్డ చూపును రక్షించిన తల్లితండ్రుల అప్రమత్తత, సమయోచిత చికిత్స



విశాఖపట్నం వడ్లపూడి గ్రామానికి చెందిన రమేష్ బాబు, ఆయన భార్యకు పండంటి మగపిల్లవాడు పుట్టాడు. బాబు ప్రసవతేదీకంటే ముందే పుట్టడంవలన వారి పీడియాట్రీషియన్ కంటిపరీక్ష చేయించమని సలహాను ఇచ్చారు. వారి పొరుగువారు విశాఖపట్నంలోని ఎల్విపిఇఐను సూచించారు. అక్కడ బాబుకు రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ ఉన్నట్లు గుర్తించి డా భావిక్ పంచల్ లేజర్ చికిత్స చేసారు. అవసరమైన ఫాలో-అప్ సందర్భాలన్నింటికీ బాబును తల్లితండ్రులు శ్రద్ధగా తీసుకువచ్చారు. "మొదటి నెలలలో మా బాబు కళ్ళు తెరవలేదు. కానీ, చికిత్స తరువాత ఇప్పుడు కళ్ళు తెరిచి, చుట్టూ చూస్తున్నాడు. చికిత్సపట్ల మేము ఎంతో సంతోషంగా ఉన్నాము. ముఖ్యంగా డా పంచల్‌కు ధన్యవాదాలు తెలియజేయదలచుకున్నాము" అన్నారు బాబు తండ్రి ఆనందంగా. సమయానికి చికిత్స అందకపోయి ఉంటే బాబుకి శాశ్వతంగా చూపు పోయి ఉండేది. కానీ, తల్లితండ్రుల అప్రమత్తతవలన ఆ చిన్నారి ఇప్పుడు తన చుట్టూ ఉన్న అందమైన ప్రపంచాన్ని చూడగలడు.

"నా కుడికంటి చికిత్స కోసం ఎల్విపిఇఐ విశాఖపట్నం వచ్చేముందు నేను విశాఖపట్నంలో ఎంతోమంది డాక్టర్లను సంప్రదించాను. కానీ, వారి చికిత్సతో నేను అసంతృప్తిగా ఉన్నాను. డా ఆకృతి దేశాయ్ ఎంతో సహకరించారు. ఆమె రోగి ఆందోళనలను అర్థం చేసుకుంటారు. ఆమెను నా డాక్టరుగా ఎంచుకున్నందుకు నేను ఆనందిస్తున్నాను. నా స్నేహితులు మరియు కుటుంబసభ్యులందరికీ నేను ఎల్విపిఇఐని సిఫారసు చేస్తాను."

అనిల్ కుమార్

ఒక పెద్ద కణితి అనిల్ చూపును ఆటంకపరుస్తూ, రూపంలో వైకల్యాన్ని కలిగించింది. శస్త్రచికిత్స తరువాత చూపు, రూపుకూడా పునరుద్ధరించబడ్డాయి.